LVPEI
So that all may see
LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

**నిశ్శబ్ద చూపుదొంగ గ్లకోమావలన సంభవించే అంధత్వ నివారణకు అవగాహన కల్పించడం**

***గ్లకోమా త్వరిత గుర్తింపుకొరకు వార్షిక కంటి పరీక్ష కీలకం***

*త్వరితంగా గుర్తించి, చికిత్స చేయగలిగితే గ్లకోమావలన సంభవించే దృష్టి హానిని నివారించవచ్చు*

**ప్రపంచ గ్లకోమా వారం 2023: మార్చి 12-18**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)** ప్రతి సంవత్సరం పెద్దలను మరియు పిల్లలను ప్రభావితం చేసే ఈ కంటి వ్యాధిపై ప్రజల దృష్టిని తీసుకురావడానికి తమ వ్యవస్థ అంతటా ప్రపంచ గ్లకోమా వారాన్ని పాటిస్తుంది. ప్రపంచ గ్లకోమా అసోసియేషన్ మరియు ప్రపంచ గ్లకోమా రోగుల అసోసియేషన్ల సమిష్టి ప్రపంచవ్యాప్త కార్యక్రమం ఈ ప్రపంచ గ్లకోమా వారం. 2023లో ప్రపంచ గ్లకోమా వారంగా జరుపుకుంటున్న మార్చి 12-18 సమయంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ హైదరాబాదులోని తమ కల్లం అంజిరెడ్డి ప్రాంగణంలో దృష్టిహాని కలిగించే గ్లకోమా కంటి వ్యాధిని త్వరితంగా గుర్తించడం మరియు చికిత్స చేయడంపట్ల అవగాహన పెంపొందించడానికి ఈ క్రింది కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు:

- **అవగాహనా నడక: 2023 మార్చి 12వతేదీ ఉదయం 7.00గంటలకు** ఎల్విపిఇఐ బంజారా హిల్స్ ప్రాంగణంలో ప్రారంభమై ఒక అవగాహనా నడక నిర్వహించబడుతుంది.
- **పేషంట్ ఇంటరాక్టివ్ ఫోరం**: ఆరు భాషలలో (బెంగాలీ, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, ఒడియా మరియు తెలుగు) ఎల్విపిఇఐ యూట్యూబ్ ఛానలులో ఒక ప్రత్యక్ష రోగి పారస్పరిక ఫోరం **2023 మార్చి 15 వ తేదీ మధ్యాహ్నం 3:30 నుంచి 4:30వరకూ** నిర్వహించబడుతుంది. క్రింది లింకు ఉపయోగించి ప్రశ్నలను పంపవచ్చు. ఈ ప్రశ్నలకు ప్రత్యక్ష రోగి పారస్పరిక సెషన్లో ఎల్విపిఇఐ గ్లకోమా నిపుణులు సమాధానాలు ఇస్తారు.
    - **ప్రశ్న పంపడానికి లింకు:** shorturl.at/fsEX8
    - **ప్రత్యక్ష సెషన్ హాజరవడానికి లింకు :** shorturl.at/zISV7

**గ్లకోమా** కంటి ఒత్తిడిలో పెరుగుదల సంబంధిత కంటి సమస్య. పునరుద్ధరించలేని అంధత్వానికి దారితీసే విధంగా కంటి నరాలు దెబ్బతినడం దీని సహజ లక్షణం. ప్రపంచవ్యాప్తంగా పునరుద్ధరించలేని అంధత్వానికి అతి సాధారణ కారణం గ్లకోమా. 2040 సంవత్సరంనాటికి గ్లకోమా ఉన్న రోగుల సంఖ్య 76 మిలియన్ నుంచి 111.8 మిలియన్ కు పెరుగుతుందని ప్రపంచవ్యాప్త అంచనాలు తెలియజేస్తున్నాయి. ఈ రోగులలో అత్యధికం ఆఫ్రికా మరియు ఆసియా నివాసులు. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం **పిల్లలతోసహా 1.12 కోట్ల భారతీయులు (భారతదేశ జనాభాలో 4.5%) గ్లకోమాతో బాధపడుతున్నారు. అందులో 11 లక్షలమంది గ్లకోమావలన అంధులయ్యారు.**

“కంటిలోపలి ఒత్తిడిలో పెరుగుదల ఉన్నప్పటికీ, 90% చూపు కోల్పోయేవరకూ గ్లకోమా ఉన్న వ్యక్తిలో తొలి లక్షణాలు లేదా నొప్పి ఉండదు.  గ్లకోమావలన చూపు ఒకసారి పోతే, దానిని పునరుద్ధరించలేము. అందుకే దానిని ‘నిశ్శబ్ద చూపుదొంగ’ అనికూడా అంటారు. కానీ, ఒక కంటి నిపుణుడు త్వరితంగా గుర్తించి, చికిత్స చేయడమనేది మిగిలిన చూపును సంరక్షించి, భద్రపరచడంలో సహాయపడవచ్చు. తొలిదశలలో వచ్చిన రోగులకు దృష్టి వైకల్యం ఉండదు మరియు వారు పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు. కళ్ళద్దాలకొరకు చేసే ప్రాథమిక కంటిపరీక్ష (వ్యాకోచించకుండా చేసే కంటిపరీక్ష) గ్లకోమాను కనిపెట్టలేదు. కంటి ఒత్తిడి పరీక్ష, వ్యాకోచింపజేసి ఫండస్ పరీక్ష మరియు గోనియోస్కోపీ (నిర్ణీత కేసులలో) లతో కూడిన ఒక సమగ్ర కంటిపరీక్ష మాత్రమే త్వరితంగా గ్లకోమాను నిర్ధారించడంలో సహాయపడగలదు,” అన్నారు **డా సిద్ధార్థ్ దీక్షిత్, గ్లకోమా కన్సల్టెంట్, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

గ్లకోమావలన అంధత్వంలో 80% నివారించగలిగినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 మిలియన్లమంది గ్లకోమావలన అంధులవుతున్నారు. అందులో 2/3 వంతు మహిళలు. దీనికి కారణం బహూశా అవగాహన లోపంవలన 90% గ్లకోమా కేసులు గుర్తింపబడకపోవడం కావచ్చు.

“గ్లకోమా చాలావరకు సాధారణంగా 40 ఏళ్ల వయస్సు పైబడినవారిని, ముఖ్యంగా తీవ్రమైన మయోపియా లేదా మధుమేహం ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది (40 ఏళ్ళు పైబడినవారిలో ఎనిమిదిమందిలో ఒకరికి గ్లకోమా వచ్చే ప్రమాదం ఉన్నది). గ్లకోమా కుటుంబ చరిత్ర ఉన్నవారికి లేదా కంటికి గాయాలు అయినవారికి లేదా కంటి శస్త్రచికిత్సలు జరిగినవారికికూడా గ్లకోమా వచ్చే ప్రమాదమున్నది. వారు గ్లకోమాను తోసిపుచ్చడానికి తమ కళ్ళకు వార్షికంగా పరీక్ష చేయించుకోవాలి” అని జోడించారు డా దీక్షిత్.

స్టెరాయిడ్లను వివేకంతో, కేవలం వైద్య పర్యవేక్షణలో మాత్రమే వాడాలనేది డాక్టర్లు చేసే మరొక హెచ్చరిక. అతిగా స్టెరాయిడ్లు వాడటంకూడా గ్లకోమాకు దారితీయవచ్చు.  కంటి మందుచుక్కలు, ఇన్హేలర్లు, ఆయింట్మెంట్లు లేదా మాత్రలవంటి స్టెరాయిడ్లను వాడటం తప్పనిసరి అయితే, గ్లకోమాను తోసిపుచ్చడానికి క్రమబద్ధంగా కంటిపరీక్ష చేయించుకోవాలి.

**<u>గుర్తుంచుకోవలసిన విషయాలు:</u>**

- 40 ఏళ్ళు పైబడినవారిలో ఓపెన్-యాంగిల్ గ్లకోమా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటం నిజమైనప్పటికీ, 40 ఏళ్లకు తక్కువ వయసున్నవారిని ప్రభావితం చేయగల ఇతర గ్లకోమా రకాలు (కొన్ని చాలా తీవ్రమైనవి) ఉన్నాయి.
- అసాధారణమైన కంటి అభివృద్ధి కారణంగా నవజాత శిశువులు మరియు చిన్నపిల్లలకు గ్లకోమా రావచ్చు. ఈ పిల్లలకు పెద్ద నీలి కళ్ళు ఉంటాయి.
- గ్లకోమావలన కోల్పోయిన చూపును శుక్ల శస్త్రచికిత్స (లెన్స్ పెట్టడం) పునరుద్ధరించగలదా? లెన్స్ మార్చడంద్వారా పాడైన ఫిలిం (లేదా 100 మెగాపిక్సెల్ సెన్సార్) ఉన్న కెమేరాను బాగుచేయలేనట్లే,

కేవలం శుక్లం తొలగించడం మరియు ఇంట్రాఆక్యులర్ లెన్స్ పెట్టడంవలన గ్లకోమా ఉన్న కన్ను ప్రయోజనం పొందదు.

<u>**చికిత్స**</u>

- రకం, తీవ్రత మరియు పూర్వ చరిత్ర ఆధారంగా, గ్లకోమాకు మందులతో (సాధారణంగా కంటి మందుచుక్కలు), లేజర్లు (వివిధరకాలు) మరియు అవసరమైతే శస్త్రచికిత్సతో చికిత్స చేయవచ్చు
- కంటి ఒత్తిడిని నియంత్రించడం మరియు గ్లకోమావలన మరింత దృష్టి నష్టాన్ని నివారించడం గ్లకోమా చికిత్స లక్ష్యం.
- సాధారణంగా గ్లకోమా శస్త్రచికిత్స లక్ష్యం దృష్టిని మెరుగుపరచడం కాదు, మిగిలిన చూపును భద్రపరచడం.
- కంటికి శుక్లం ఉన్నప్పుడు, శుక్లానికి ఆపాదించే చూపును శుక్ల సంబంధిత శస్త్రచికిత్సద్వారా తిరిగి పొందవచ్చు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 270+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.